శిరసి కవలలకు ఒకే ర్యాంకు

బెంగళూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ఉత్తరకన్నడ జిల్లా శిరసికి చెందిన కవలలు దక్ష, రక్షా ద్వితీయ పీయూ ఫలితాల్లో ఆరో ర్యాంకు సాధించి ప్రతిభను చాటారు. ప్రముఖ వైద్య దంపతులు దినేశ్‌హెగ్డే, సుమన్ హెగ్డేల సంతానం వీరు. బెంగళూరు దీక్షా కళాశాలలో చదువుతున్న వీరు 594 మార్కులు సాధించారు.



దక్ష, రక్ష



సంజనాబాయి స్టేట్ టాపర్(ఆర్ట్స్) | దీపశ్రీ (కామర్స్) | దీక్ష (సైన్స్) | అమూల్యా కామత్ (సైన్స్) | ప్రతీక్ష (కామర్స్ 2)



ఫలితాలు ప్రకటిస్తున్న మంత్రి మధు బంగారప్ప

అదరగొట్టిన అమ్మాయిలు..!

- ద్వితీయ పీయూలో మరోసారి బాలికలదే పైచేయి
- 73.45శాతం ఉత్తీర్ణత... గత ఏడాది కంటే 7శాతం తగ్గుదల
- గ్రామీణ పరిధిలో 69.33శాతం.. నగరాల్లో కాస్త మెరుగు
- టాప్‌లో ఉడుపి.. చివరిస్థానంలో యాదగిరి జిల్లా

బెంగళూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ద్వితీయ పీయూ ఫలితాల్లో అమ్మాయిలు అదరగొట్టారు. పరీక్షలు ఏవైనా బాలికలదే పైచేయి అని మరోసారి రుజువైంది. మంగళవారం ద్వితీయ పీయూ పరీక్షల ఫలితాలను ప్రాథమిక విద్యా శాఖ మంత్రి మధుబంగారప్ప బెంగళూరులో ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 73.45శాతం నగటు ఉత్తీర్ణత సాధ్యమైంది. ఇందులో బాలికల్లో 77.88 శాతం, బాలురు 68.22శాతం ఉత్తీర్ణులయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో 69.33శాతం సాధించగా, నగర ప్రాంతాల్లో 74.55శాతం సాధ్యమైంది. 2024-25 ద్వితీయ పీయూ పరీక్షలు మార్చి 1నుంచి 20వ తేదీ వరకు జరిగాయి. రాష్ట్రంలోని 5050 పీయూ కళాశాలల్లో పరీక్షలు జరిగాయి. ఆర్ట్స్ విభాగంలో 1,53,043మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 81,553 మంది ఉత్తీర్ణులు కాగా 53.29శాతం సాధించారు. సైన్స్ విభాగంలో 2,80,433మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 2,31,461మంది ఉత్తీర్ణులై 82.54శాతం సాధ్యమైంది. కామర్స్ విభాగంలో 2,04,329మంది పరీక్షల్లో పాల్గొనగా 155425మంది ఉత్తీర్ణులై 76.07శాతం సాధ్యమైంది. మొత్తం 6,37,805మంది పరీక్షలు రాయగా 4,68,439మంది ఉత్తీర్ణులై 73.45 శాతం మంది పాస్ అయ్యారు.



నిర్మల, ఆర్ట్స్ స్టేట్ రెండో ర్యాంకర్

జిల్లా పేరు	ఉత్తీర్ణతా శాతం
1. ఉడుపి	93.90
2. దక్షిణకన్నడ	93.57
3. బెంగళూరు దక్షిణ	85.36
4. కొడుగు	83.84
5. బెంగళూరు ఉత్తర	83.31
6. ఉత్తరకన్నడ	82.93
7. శివమొగ్గ	79.91
8. బెంగళూరు గ్రామీణ	79.70
9. చిక్కమగళూరు	79.56
10. హాసన్	77.56
11. చిక్కబళ్ళాపుర	75,80
12. మైసూరు	74.30
13. చామరాజనగర్	73.97
14. మండ్య	73.27
15. బాగల్‌కోట	72.83
16. కోలార్	72.45
17. ధారవాడ	72.32
18. తుమకూరు	72.02
19. రామనగర్	69.71
20. దావణగెరె	69.45
21. హావేరి	67.56
22. బీదర్	67.31
23. కొప్పళ	67.20
24. చిక్కోడి	66.76
25. గదగ	66.64
26 బెళగావి	65.37
27. బళ్ళారి	64.41
28. చిత్రదుర్గ	59.87
29. విజయపుర	58.81
30. రాయచూరు	58.75
31. కలబురగి	55.70
32. యాదగిరి	48.45

8 కళాశాలల్లో జీరో ఫలితాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల 8 ప్రభుత్వ కళాశాలల్లో జీరో ఫలితాలు నమోదయ్యాయి. 13 కళాశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధ్యమైంది. 123 ప్రైవేటు కళాశాలల్లో జీరోశాతం ఫలితాలు రాగా, 134 కళాశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధ్యమైంది. ప్రభుత్వ కళాశాలల్లో 57శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఎయిడెడ్ కళాశాలల్లో 60శాతం, అన్ ఎయిడెడ్ కళాశాలల్లో 90శాతం ఫలితాలు సాధ్యమయ్యాయి. 2023-24 పరీక్షల్లో 81.15శాతం ఫలితాలు నమోదు కాగా ప్రస్తుతం 73.45 శాతం నమోదుతో గత ఏడాదికంటే 7.7శాతం ఫలితాలు తక్కువయ్యాయి. 85 శాతానికిపైగా ఉత్తీర్ణత సాధించినవారిలో 1,00,571మంది కాగా 60-80 శాతం సాధించినవారు 2,78,054, 50-60 శాతం పొందినవారిలో 70,969, 50శాతం కంటే తక్కువ మార్కులతో ఉత్తీర్ణులైనవారు 18845మంది, తొలిసారి పరీక్షల్లోనే ఉత్తీర్ణులైనవారిలో 4,68,439, సప్లిమెంటరీ ద్వారా ఉత్తీర్ణులైనవారు 2987మంది, ప్రైవేట్ అభ్యర్థులు 4830మంది ఉన్నారు.

ఉడుపి టాప్.... చివరలో యాదగిరి

ఏటా ఫలితాల్లో తీర ప్రాంత జిల్లాలు టాప్‌గా నిలుస్తాయి. అదే తరహాలోనే మరోసారి పీయూ (మిగతా 8లో)

(మిగతా 8లో)

సైన్స్ విభాగంలో టాపర్స్ వీరే...

పేరు	మార్కులు	కళాశాల
అమూల్యకామత్	599	ఎక్స్‌పర్ట్ పీయూ, మంగళూరు
దీక్ష ఆర్	599	వాగ్దేవి పీయూ కాలేజ్, శివమొగ్గ.
బిందు నవళె	598	ఆళ్వాస్, మూడబిదరి.
రాజయదువంశియాదవ్	598	ఆళ్వాస్, దక్షిణకన్నడ.
విజేత్ జి గౌడ	598	ఆళ్వాస్, మూడబిదరి
అదితి వీరేశ్‌అంగడి	597	సర్ ఎంవీ కాలేజ్, దావణగెరె.
అక్షయ్ ఎం హెగ్డే	597	ఆళ్వాస్, మూడబిదరి.
క్షమా సి.పి.	597	కణ్బూరు విద్యానికేతన్, రాణిబెన్నూరు
ప్రణతి ఎన్‌జె	597	మాస్టర్ కాలేజ్, హొయసలనగర
ప్రేక్ష ఎంఎస్	597	ఆళ్వాస్, మూడబిదరి

కామర్స్‌లో...

దీపశ్రీ ఎస్	599	కెనరా పీయూ కాలేజ్, మంగళూరు.
తేజస్విని ఎంఎ	598	కొప్ప, మైసూరు జిల్లా.
హెచ్‌బి భార్గవి	597	మహిళా సమాజ కళాశాల, కోలారు.
ప్రణయ్ బాలాసాహెబ్	597	ఆళ్వాస్, మూడబిదరి.
ప్రతీక్ష	597	ఏఎస్‌సి కాలేజ్, రాజాజినగర్
తాన్వి హేమంతపాటిల్	597	గుగ్వే కాలేజ్, తిళకవాడి, బెళగావి.
వైష్ణవి ప్రసాద్‌భట్	597	ఆళ్వాస్, మూడబిదరి
అమృతవర్షిణి ఎస్	596	జైన్ పీయూ కాలేజ్, జయనగర్.
అనుప్ షావనాగోమ్స్	596	ఎక్సలెంట్, మూడబిదరి.
ధాత్రి	596	సదిద్వాసెమి కాలేజ్, మైసూరు.

ఆర్ట్సలో..

పేరు	మార్కులు	కళాశాల
ఆర్.సంజనాబాయి	597	ఐఎన్‌డిపి కాలేజ్, కూడ్లిగి, బళ్ళారి.
కె.నిర్మల	596	పంచమశాలి పీయూ కాలేజ్, ఇటగి
శ్రీజయదర్శిని	595	మహారాణి లా పీయూ కళాశాల మల్లేశ్వరం
ఇనేష్క. నడుగడ్డిఅ	594	విద్యానగర్, హుబ్బళ్ళి
కావేరి పవడి మల్లపుర	594	చిక్కోడి, బెళగావి జిల్లా
నాగవేణి ఆంథోణి	593	హుబ్బళ్ళి
యుక్తశ్రీ	593	పుత్తూరు
సునిత	592	కూడ్లగి, బళ్ళారి.
గౌతమి	591	కొట్టూరు, కూడ్లగి, బళ్లారి జిల్లా.
ప్రకృతి ఎన్	591	ఆళ్వాస్, మూడబిదరి.

ద్వితీయ పీయూ ఫలితాల్లో

సత్తాచాటిన సత్యం కళాశాల



జి.విఠల్‌రెడ్డి | కీర్తి.బి | గణేశ్ శెట్టి | యశ్‌మిత్ బాలాజీ



సాయిపోషిత్.ఎస్ | మహిపాల్ రెడ్డి

బళ్లారి సిటీ, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): 2024-25 సంవత్సరానికిగాను జరిగిన ద్వితీయ పీయూసీ పరీక్షల్లో బళ్లారి సత్యం పీయూ కాలేజ్ దావణగేర సర్.ఎంవీ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న సత్యం కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారని చైర్మన్ సురేశ్‌కుమార్, జగదీశ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సైన్స్ విభాగంలో విఠల్‌రెడ్డి.జి 600మార్కులకు గాను 592మార్కులు సాధించి జిలాలో ప్రథమ స్థానంలో నిలిచారు. కీర్తి బి. 600/ 582, జి.గణేశ్ శెట్టి 574, యశ్‌మిత్ బాలాజీ.పి 574, సాయిఫోషిత్.ఎస్, 572, కే.మహిపాల్‌రెడ్డి 565, ఆర్.బి. శివాంబిక 564, ఎస్.శ్రీజా 564,ఆకాంక్ష హచ్.కే. 563, పి.ఎస్. శ్రీయా 563మార్కులు సాధించి కాలేజివ పేరు నిలబెట్టారని వారన్నారు. అంతే కాకుండా గణితంలో నూటికి నూరు మార్కులు ఒకరు. సైన్స్‌లో ముగ్గురు, వందకు వందశాతం మార్కులు సాధించారన్నారు. 70మంది విద్యార్థులు డిస్టింక్షన్, 80మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో మొత్తం 97.52శాతం ఫలితాలు సాధించారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థులను తోటి విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది అభినందించారు. మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని యాజమాన్యం అభినందించింది.



శివాంబిక | శ్రీజ | ఆకాంక్ష | శ్రేయ


అధరాలి..!

ఆశాజనంగా చీనీ దిగుబడులు


గంపెడు ఆశలు పెట్టుకున్న రైతులు

గిట్టుబాటు ధర దక్కితే లాభాలే..





మన్నీలలో కోసిన చీనీకాయలు



అనంత మార్కెట్‌కు వచ్చిన చీనీ కాయలు

అనంతపురం రూరల్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): చీనీ సీజన్ మొదలైంది. పంటపై రైతులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో దిగుబడులు ఆశాజనంగా ఉన్నట్లు అన్నదాతలు చెబుతున్నారు. ప్రస్తుతం అనంత వ్యవసాయ మార్కెట్ యార్డులోని చీనీ మార్కెట్‌కు వస్తున్న ఉత్పత్తులను బట్టి చూస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. నాలుగైదు రోజులుగా వెయ్యి టన్నులకుపైగా చీనీ ఉత్పత్తులు మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. దిగుబడులకు అనుగుణంగా మార్కెట్‌లో గిట్టుబాటు ధర దక్కితే ఈఏడు రైతుల పంట పండినట్లే.

40వేల హెక్టార్లలో సాగు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 40వేల హెక్టార్లలో చీనీ సాగు చేస్తున్నారు. ప్రస్తుతం 30వేల హెక్టార్లలో దిగుబడులు వస్తున్నట్లు సంబంధిత అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. గతేడాది కంటే ఈసారి దిగుబడులు మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు. గతేడాది హెక్టారుకు 15 నుంచి 17 టన్నుల దిగుబడులు వచ్చినట్లు ఉద్యాన శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. ఈ ఏడాది 20 నుంచి 21 టన్నుల దిగుబడులు వచ్చే అవకాశం ఉందంటున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించడం, నీటి లభ్యత బాగుండడమే ఇందుకు కారణమని అన్నదాతలు పేర్కొంటున్నారు.

గిట్టుబాటు ధర దక్కితే..

దిగుబడులకు అనుగుణంగా గిట్టుబాటు ధర దక్కితే లాభాల పంట పండినట్లేనని అన్నదాతలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మందులు, స్ప్రేయింగ్ ఇతరత్రా వాటితో కలుపుకుని ఎక రా నికి రూ.80వేల నుంచి రూ.లక్ష వరకు పెట్టుబడుల రూపంలో ఖర్చవుతున్నట్లు రైతులు అంటున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో టన్ను రూ.28వేల నుంచి రూ.30వేల మధ్య పలుకుతోంది. వ్యాపారులకు సూట్ రూపంలో రెండు టన్నులు, ఏరివేత క్రమంలో పది టన్నులకు మరో టన్ను కాయలు పోతాయంటున్నారు. అంటే పది టన్నులకు ఏడు టన్నులకే ధర దక్కుతుంది. ప్రస్తుత ధరలతో రైతులకు ఏకోశానా గిట్టుబాటయ్యే పరిస్థితి లేదంటున్నారు. కనీసం టన్ను రూ.40వేలు పలికితే రైతులకు లాభం చేకూరే వీలుంటుందంటున్నారు. బయటి వ్యాపారులు రాకపోవడంతో ధర పెరగలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. స్థానిక వ్యాపారులు సిండికేట్ అయి ధర నిర్ణయించి, కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తద్వారా బయటి వ్యాపారులతో మరో రేటు మాట్లాడుకుని పంపుతున్నారన్న వాదనలు ఆయావర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఇతర ప్రాంత వ్యాపారులు వస్తే రైతులకు కొంత మేలు చేకూరే అవకాశం ఉందంటున్నారు.

దిగుబడి బాగుంది..

అనంతపురం రూరల్ మండలం ఎనిమిదెకరాల్లో చీనీ సాగు చేశా. గతంలో కంటే ప్రస్తుతం దిగుబడి బాగుంది. గత ఏడాది చెట్టుకు 60 కేజీల వరకు దిగుబడి వచ్చింది. ఈసారి 80కేజీలకుపైగానే వచ్చింది. గిట్టుబాటు ధర దక్కితే రైతులకు లాభం వస్తుంది. ప్రస్తుత ధరతో గిట్టుబాటయ్యే పరిస్థితి లేదు. ధర పెరిగితే బాగుంటుంది. కనీసం టన్ను రూ.40వేలతో అమ్ముడుపోతే రైతులకు లాభం చేకూరుతుంది.

- త్రిలోక్‌నాయుడు, రైతు, మన్నీల

ధర చూసి భయమేస్తోంది..



గతేడాది పంట సాగుకు ఇబ్బందులు పడ్డాం. పెట్టుబడులు పెట్టినా నీటి సమస్యతో కష్టపడ్డాం. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత బాగుండటంతో ఆ కష్టాలు తప్పాయి. దిగుబడులు కొంత వరకు బాగానే ఉన్నాయి. ఈ ఏటా పెట్టుబడులకే రూ.10లక్షలకుపైగా ఖర్చయింది. ప్రస్తుత ధర చూస్తే భయమేస్తోంది. టన్ను రూ.30వేలు కూడా పలకడం లేదు. ఇలా అయితే రైతుకు నష్టమే. ధర చూసి రైతులు కాయలు కూడా కోయడం లేదు. సీజన్ ఇంకా ఉండటంతో మంచి ధర వస్తుందని ఆశిస్తున్నాం. మంచి ధర వస్తే కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది.

- నరసింహారెడ్డి, రైతు, ముకుందాపురం

నగదు ప్రోత్సాహమేదీ?

రెండు నెలల కిందటే ముగిసిన డీఎస్సీ కోచింగ్



బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయం



ఉచిత డీఎస్సీ కోచింగ్‌కు హాజరైన అభ్యర్థులు(ఫైల్)

జాబితా పంపిన జిల్లా అధికారులు

అభ్యర్థులకు తప్పని ఎదురుచూపు

అనంతపురం ప్రెస్‌క్లబ్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): బీసీ స్టడీ సర్కిల్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీకి ఉచితంగా శిక్షణ ఇచ్చారు. అందులో భాగంగానే అనంతపురం జిల్లాలోని బీసీ స్టడీ సర్కిల్లో ఉచిత శిక్షణకు నోటిఫికేషన్ విడుదల చేసి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గత నవంబరు 16న డీఎస్సీ ఉచిత శిక్షణను మొదలుపెట్టి జనవరి 31వ తేదీతో ముగించారు. అభ్యర్థులకు శిక్షణా కాలంలో మెటీరియల్, ఉపకార వేతనం చెల్లిస్తామన్న హామీ అలాగే మిగిలిపోయింది. శిక్షణ ముగిసి రెండునెలలు పూర్తయినా రాష్ట్రస్థాయి అధికారుల నుంచి నగదు అందించే విషయంలో ఎలాంటి స్పందన కనిపించలేదు. బీసీ స్టడీ సర్కిల్ జిల్లా అధికారులను ఆరా తీస్తే... వివ రా లను రాష్ట్రశాఖకు పంపాం. అక్కడి నుంచి నిధులు విడుదల చేస్తే.. అభ్యర్థుల ఖాతాలకు జమ అవుతుందని చెప్పుకొస్తున్నారు.

మెటీరియల్, నగదు ఏదీ..?

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి దాదాపు 210 మంది అభ్యర్థులు శిక్షణకు దరఖాస్తు చేసుకున్నారు. అందులో 140 మంది ఉచిత శిక్షణకు ఎంపికయ్యారు. మధ్యలోనే 47 మంది శిక్షణకు గైర్హాజరయ్యారు. శిక్షణ ముగిసే సమయానికి 93 మంది అభ్యర్థులు ఉన్నారు. ఇప్పటికే అభ్యర్థులు వారి బ్యాంకు ఖాతా వివరాలను స్టడీ సర్కిల్ అధికారులకు అందజేశారు. వీరందరికి శిక్షణ దరఖాస్తులు తీసుకునే సమయంలోనే మెటీరియల్‌కు రూ. 1000, శిక్షణ కాలానికి నెలకు రూ. 1500 చొప్పున రెండు నెలలకు రూ. 3000 ఉపకార వేతనం చెల్లిస్తామని ప్రకటించారు. ఇప్పటికి వరకూ అభ్యర్థులకు సొమ్ము జమకాలేదు.

శిక్షకులదీ అదే పరిస్థితి...

బీసీ స్టడీ సర్కిల్లో డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు బీసీ స్టడీ సర్కిల్ అధికారులు సెషన్ల వారీగా దాదాపు 15 మందికిపైగా శిక్షకులను నియమించారు. వారు సబ్జెక్టుల వారిగా శిక్షణ ఇచ్చారు. సెషన్(ఒకటిన్నర గంట) చొప్పున రోజుకు 5 సెషన్ల పాటు అభ్యర్థులకు శిక్షణ అందించారు. వారికి ఇంత వరకూ నగదు జమచేయలేదు. వారు తమ బ్యాంకు ఖాతా వివరాలు స్టడీ సర్కిల్‌కు అందించారు.

వివరాలను రాష్ట్రశాఖకు పంపాం



బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించిన డీఎస్సీ ఉచిత శిక్షణ మెటీరియల్, ఉపకార వేతనాలకు సంబంధించిన అభ్యర్థుల వివరాలను రాష్ట్ర అధికారులకు పంపాం. ఇంకా కొంత మంది అభ్యర్థుల నుంచి వివరాలు అందాల్సిన ఉంది. రాష్ట్రశాఖ నుంచి ఫండ్ రిలీజ్ అయితే.. నేరుగా అభ్యర్థుల ఖాతాకు నగదు జమవుతుంది. ఈ విషయంలో అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

- సుమన జయంతి, డైరెక్టర్, బీసీ స్టడీ సర్కిల్



570 మార్కులు సాధిస్తే..

విమానం ఎక్కిస్తా

పదో తరగతి విద్యార్థులకు ఎంఈఓ బంపర్ ఆఫర్

● సొంత మండలంలో విద్యాభివృద్ధికి కృషి ● పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలల అభివృద్ధి

బెళుగుప్ప, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): 'రేయ్.. పిల్లలూ..! బాగా చదవండి. మంచి మార్కులు తెచ్చుకోండి. పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుంటే మిమ్మల్ని విమానం ఎక్కిస్తా'. ఈ మాటలు ఏ తండ్రో తన పిల్లలకు చెప్పినవి కావు. ఓ ఎంఈఓ తన మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఇచ్చిన బంపర్ ఆఫర్. ఇలాంటి వాటితో విద్యార్థుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ తన సొంత మండలం బెళుగుప్పలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు మండల విద్యాధికారి పాటిల్ మల్లారెడ్డి.

టీచర్ నుంచి ఎంఈఓగా..



విద్యార్థులకు సూచనలిస్తున్న ఎంఈఓ

పాటిల్ మల్లారెడ్డి స్వగ్రామం బెళుగుప్ప మండలంలోని ఎర్రగుడి. తండ్రి వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటరెడ్డి. తల్లి సుశీలమ్మ. ఈయన బెళుగుప్ప ఉన్నత పాఠశాలలో పదో తరగతి (1978-79) వరకు చదువుకున్నారు. ఎర్రగుడి నుంచి బెళుగుప్పకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రతి రోజు రెండు కిలోమీటర్లు కాలినడకన పాఠశాలకు వచ్చేవారు. ఎమ్మెస్సీ, బీఈడీ పూర్తి చేసి 1989లో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2023జూలైలో సొంత మండలానికి ఎంఈవోగా వచ్చారు.

చదువుకున్న పాఠశాల అభివృద్ధికి చర్యలు

చదివిన పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఎంఈఓ మల్లారెడ్డి పూర్వ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. బెళుగుప్ప పాఠశాలలో చదివి ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు తెచ్చుకున్న వారికి, బాగా స్థిరపడిన వారికి పాఠశాలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు. ప్రధానోపాధ్యాయుడు వెంకట ప్రసాద్ రాజశేఖర్ సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలకు ప్రధాన ద్వారం, క్రీడలు ఆడేందుకు వివిధ రకాల కోర్టులు, సరస్వతి, గణపతి విగ్రహాల ఏర్పాటు, సమావేశ వేదిక నిర్మాణం, కంప్యూటర్లు, ప్రింటింగ్, స్కానింగ్ మిషనరీ, కుర్చీలు సమకూర్చారు.





పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్మించిన సరస్వతి నిలయం, ఎంఈఓ పాటిల్ మల్లారెడ్డి

విమానమెక్కిస్తా

తన సొంత మండల విద్యార్థులను పదో తరగతిలో జిల్లా టాపర్లుగా నిలపడానికి మల్లారెడ్డి పట్టుదలగా పని చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో 570 మార్కులు సాధిస్తే సొంత ఖర్చులతో బెంగళూరు నుంచి హైదరాబాదు వరకు విమానంలో తీసుకెళ్తానని బంపర్ ఆఫర్ ఇచ్చారు. బెళుగుప్ప టీడీపీ నాయకుడు పెద్దతిప్పయ్య సహకారంతో మండలంలో పదో తరగతి విద్యార్థులందరికీ స్టడీ మెటీరియల్ అందజేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను స్థానిక టీడీపీ నాయకుల సహకారంతో మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ చూపుతున్నారు. ఇలా మండల విద్యాభివృద్ధికి మల్లారెడ్డి నిర్విరామంగా కృషి చేస్తూ, బాధ్యత మరువని బడి పంతులుగా మన్నన పొందుతున్నారు.

ఔత్సాహికులకు ప్రోత్సాహం..!

● పరిశ్రమలకు రాయితీలు పెంచుతూ ఉత్తర్వులు ● త్వరలో ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

● స్వాగతిస్తున్న పారిశ్రామిక ఔత్సాహికులు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు స్థాపించే పారిశ్రామిక ఔత్సాహికులకు రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రోత్సాహాన్ని అందించనుంది. నూతన ప్రభుత్వం అధికారంలోకి రాగానే గతంలోని 2023-2027 పాలసీని రద్దు చేసి, 2024- 2029 కొత్త పారిశ్రామికాభివృద్ధి పాలసీని తీసుకు వచ్చింది. తాజాగా పరిశ్రమల స్థాపనకు రాయితీలు ఖరారు చేయడంతోపాటు అమలుకు సంబంధించిన విధివిధానాలతో ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఎన్నడూలేని విధంగా పెట్టుబడి రాయితీని పెంచింది. త్వరలోనే కొత్త పరిశ్రమల స్థాపనకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం. పరిశ్రమల యూనిట్ విలువతోపాటు రాయితీలు పెంచడంపై ఔత్సాహికులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

స్పెషల్ కేటగిరిలో..

స్పెషల్ కేటగిరి కింద మహిళలు, బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగులు, హిజ్రాలకు ఉత్పత్తి, సేవా రంగం, సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు 45 శాతం పెట్టుబడి రాయితీ వర్తింపజేసింది. రూ.2.50 కోట్ల వరకు యూనిట్ విలువ కలిగిన పరిశ్రమలను సూక్ష్మ పరిశ్రమల కేటగిరిలోకి చేర్చారు. గతంలో రూ.కోటి దాకా యూనిట్ విలువ కలిగిన పరిశ్రమలను సూక్ష్మపరిశ్రమలుగా భావించేవారు. రెండు విడతల్లో సబ్సిడీ సొమ్మును జమ చేస్తారు. సూక్ష్మ పరిశ్రమలకు రూ.45 లక్షల దాకా సబ్సిడీ సీలింగ్ విధించారు. చిన్న పరిశ్రమలకు 45 శాతం సబ్సిడీని వర్తింపజేశారు. రూ.25 కోట్ల దాకా యూనిట్ విలువ కలిగిన పరిశ్రమలను చిన్న పరిశ్రమలుగా పరిగణిస్తారు. గతంలో రూ.10 కోట్ల దాకా యూనిట్ విలువ కలిగిన పరిశ్రమలను చిన్న పరిశ్రమలుగా భావించేవారు. మూడు విడతల్లో సబ్సిడీ సొమ్మును జమ చేస్తారు. రూ.4.50 కోట్ల దాకా సబ్సిడీ సీలింగ్ విధించారు. మధ్యతరహా పరిశ్రమలకు 35 శాతం సబ్సిడీ వర్తింపజేశారు. రూ.125 కోట్ల దాకా యూనిట్ విలువ కలిగిన పరిశ్రమలు మధ్యతరహా కిందకు వస్తాయి. గతంలో రూ.50 కోట్ల దాకా యూనిట్ విలువ కలిగిన పరిశ్రమలను మధ్యతరహా పరిశ్రమగా భావించేవారు. రూ.7 కోట్లకు సబ్సిడీ సీలింగ్ విధించారు. నాలుగు విడతల్లో సబ్సిడీ సొమ్మును జమ చేస్తారు.

ట్రాన్స్‌పోర్టు సర్వీస్..

ట్రాన్స్‌పోర్టు సర్వీస్ కేటగిరిలో ఎస్సీఎస్టీలకు సూక్ష్మ పరిశ్రమల కింద 45 శాతం సబ్సిడీ వర్తింపజేస్తారు. రూ.45 లక్షలు సీలింగ్ విధించారు. రెండు విడతల్లో సబ్సిడీ సొమ్మును జమ చేస్తారు. చిన్న పరిశ్రమల కింద 45 శాతం సబ్సిడీ వర్తింపజేస్తారు. రూ.75 లక్షలు సబ్సిడీ సీలింగ్ విధించారు. రెండు విడతల్లో సబ్సిడీ సొమ్మును జమ చేస్తారు. మధ్యతరహా పరిశ్రమల కింద 35 శాతం సబ్సిడీ వర్తింపజేస్తారు. రూ.75 లక్షల దాకా సబ్సిడీ సీలింగ్ విధించారు. నాలుగు విడతల్లో సబ్సిడీ సొమ్ము జమ చేస్తారు.

విద్యుత్ సబ్సిడీ..

జనరల్ కేటగిరిలో యూనిట్‌కు ఒక్క రూపాయి విద్యుత్ సబ్సిడీ వర్తింపజేస్తారు. స్పెషల్ కేటగిరిలో సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు యూనిట్‌కు రూ.1.50, మధ్యతరహా పరిశ్రమలకు యూనిట్‌కు ఒక్క రూపాయి సబ్సిడీ వర్తింపజేస్తారు. అన్ని కేటగిరిల పరిశ్రమలకు అమ్మకపు పన్ను (ఎస్‌జీఎస్టీ)పైనా సబ్సిడీ వర్తింపజేయాలని నిర్ణయించారు.



పరిశ్రమల శాఖ జిల్లా కార్యాలయం

వైసీపీ హయాంలో అరకొరే..

వైసీపీ ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక ఔత్సాహికులకు అరకొరగానే సబ్సిడీని వర్తింపజేశారు. అప్పట్లో 2023-27 పాలసీ కింద ఉత్పత్తి, సేవా రంగం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు 15 శాతం సబ్సిడీని మాత్రమే వర్తింపజేశారు. రూ.20 లక్షల సబ్సిడీ సీలింగ్ విధించారు. ఇందులో మహిళలకు రూ.30 లక్షలు సబ్సిడీ సీలింగ్ విధించారు. ఎస్సీ, ఎస్టీలకు 45 శాతం సబ్సిడీ వర్తింపజేశారు. ఉత్పత్తి, సేవా రంగాలకు రూ.1.20 కోట్లు, ట్రాన్స్‌పోర్టుకు రూ.75 లక్షలు దాకా సబ్సిడీ సీలింగ్ విధించారు. విద్యుత్ సబ్సిడీ కింద సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు యూనిట్‌కు ఒక్కరూపాయి, ఎస్సీఎస్టీలకు యూనిట్‌కు రూ.1.50 వర్తింపజేశారు. సబ్సిడీ తక్కువగా ఉండడంతో పారిశ్రామిక ఔత్సాహికులు పెద్దగా దరఖాస్తు చేసుకోలేదు.

జనరల్ కేటగిరి..

జనరల్ కేటగిరి (ఓసీ పురుషులు) కింద ఉత్పత్తి, సేవా రంగం సూక్ష్మ పరిశ్రమలకు 25 శాతం సబ్సిడీ వర్తింపజేస్తారు. రూ.25 లక్షలకు సబ్సిడీ సీలింగ్ విధించారు. రెండు విడతల్లో సబ్సిడీ సొమ్మును జమ చేస్తారు. చిన్న పరిశ్రమలకు 25 శాతం సబ్సిడీ వర్తింపజేస్తారు. రూ.1.50 కోట్ల దాకా సబ్సిడీ సీలింగ్ విధించారు. మూడు విడతల్లో సబ్సిడీ సొమ్మును జమ చేస్తారు. మధ్యతరహా పరిశ్రమలకు 25 శాతం సబ్సిడీ వర్తింపజేస్తారు. రూ.7 కోట్ల దాకా సబ్సిడీ సీలింగ్ విధించారు. నాలుగు విడతల్లో సబ్సిడీ సొమ్మును జమ చేస్తారు.

త్వరలో దరఖాస్తుల స్వీకరణ

2024- 2029 పారిశ్రామికాభివృద్ధి పాలసీకి సంబంధించి ప్రభుత్వం జీవోతోపాటు విధివిధానాలను విడుదల చేసింది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు పెట్టుబడి రాయితీని నిర్ణయించింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు త్వరలోనే అవకాశం కల్పించనుంది. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే పారిశ్రామిక ఔత్సాహికుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల మేరకు పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.



-శ్రీనివాసయాదవ్, జీఎం, పరిశ్రమల శాఖ

గుంతలకు గుడ్ బై!

జాతీయ రహదారుల మరమ్మతులకు గ్రీన్ సిగ్నల్




గుంతకల్లు వద్ద గుంతలమయంగా మారిన రోడ్డు (ఫైల్)

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారులపై వాహనదారులకు గుంతల తిప్పలు తప్పనున్నాయి. మరమ్మతులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే కొన్నిచోట్ల పనులు కూడా మొదలయ్యాయి. మరికొన్ని చోట్ల ప్రారంభించాల్సి ఉంది. స్వల్పకాలిక నిర్వహణ కింద అధికారులు పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 67వ జాతీయ రహదారిపై జిల్లాలోని గడేకల్లు, గుంతకల్లు, డొనేకల్లు ప్రాంతాల్లో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వాటి మరమ్మతులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఆ మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. పనులు కూడా పూర్తి చేశారు. అదే తరహాలో ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారుల మరమ్మతులకు పెద్దఎత్తున శ్రీకారం చుట్టారు.

పండమేరు బ్రిడ్జి మరమ్మతులకు..

అనంతపురం నగర పరిధిలోని పండమేరు బ్రిడ్జి మరమ్మతులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో కురిసిన వర్షాలకు పండమేరుకు భారీ వరద వచ్చింది. ఆ నీటి ప్రవాహం కారణంగా పండమేరు బ్రిడ్జి కింది భాగంలో దెబ్బతింది. దీనిని గుర్తించిన జాతీయ రహదారుల అధికారులు ఆర్డీటీ స్టేడియం వద్ద ఉన్న పండమేరు పాత బ్రిడ్జి మీద వాహన రాకపోకలు నిలిపివేశారు. నూతన బ్రిడ్జిపైనే రాకపోకలు సాగించేలా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుండటంతో బ్రిడ్జి మరమ్మతులకు స్థానిక అధికారులు నివేదిక పంపారు. అందుకు ఉన్నతాధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మరమ్మతులు చేపట్టేలా సంకేతాలు వచ్చాయి. మరో రెండు రోజుల్లో ఉత్తర్వులు రానున్నట్లు అధికార యంత్రాంగం చెప్పుకొస్తోంది. వీలైనంత త్వరలో మరమ్మతులు ప్రారంభించే అవకాశం ఉంది.



రోడ్డు మరమ్మతుల తరువాత ఇలా..

ముదిగుబ్బ-కదిరి ఫోర్ లేన్‌కు ఓకే..

శ్రీసత్యసాయి జిల్లాలో 42వ నంబరు జాతీయ రహదారిపై ముదిగుబ్బ, కదిరి మధ్య ప్రస్తుతం డబుల్ లేన్ రోడ్డు ఉంది. 22 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు రూ.5 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. త్వరలోనే ఆమోదం లభించనున్నట్లు తెలిసింది. అదే రోడ్డును నాలుగు లేన్లుగా విస్తరించేందుకు రూ.427.26 కోట్లతో ప్రతిపాదనలు పంపగా.. అనుమతులు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు చేపట్టనున్నారు.

ముదిగుబ్బలో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణానికి..

ముదిగుబ్బలో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణానికి రూ.21.97 కోట్లు మంజూరయ్యాయి. బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఇంటర్నల్ రోడ్లు గుంతలమయమయ్యాయి. బైపాస్‌రోడ్డు నుంచి మండల కేంద్రం మీదుగా తిరిగి బైపాస్ వరకు ఇంటర్నల్ రోడ్డు నిర్మించనున్నారు. ఇదే తరహాలో మడకశిరలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టగా.. పూర్తి కావచ్చాయి.

పనులు వేగవంతం చేస్తాం

జాతీయ రహదారుల మరమ్మతులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గడేకల్లు, గుంతకల్లు, డొనేకల్లు ప్రాంతాల్లో రోడ్డు మరమ్మతులు చేపట్టాం. మరికొన్ని పనులకు ప్రతిపాదనలు పంపాం. ఆమోదం లభించిన పనులను వేగవంతం చేస్తాం.

- సుధాకర్‌రెడ్డి, జాతీయ రహదారుల ఈఈ

డీకే మార్పు అనివార్యమైతే... ఖండ్రెకు కిరీటం..!

బెంగళూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డీకే శివకుమార్ మార్పు అనివార్యమైతే సీనియర్ నేత, అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రెకు అవకాశం దక్కనుందని అభిప్రాయాలు జోరందుకున్నాయి. పార్టీ అధిష్ఠానం కూడా ఆచితూచి వ్యవహరిస్తోంది. డీకే శివకుమార్ కేపీసీసీ అధ్యక్షుడిగా నాలుగేళ్లు కొనసాగారు. రెండో విడత కొనసాగించే అవకాశం లేదని తెలుస్తోంది. అయితే కొంతకాలం జాప్యం జరిగే అవకాశాలు ఉండ వచ్చునని పార్టీ వర్గాలలో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం డీకే శివకుమార్ కేపీసీసీ అధ్యక్ష పదవితోపాటు ఉపముఖ్యమంత్రి, బెంగళూరు నగరాభి వృద్ధిశాఖ మంత్రి, జలవనరులశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఒకరికి ఇన్ని పదవులు సమంజసం కాదని పార్టీ వర్గాలలో తీవ్ర వ్యతిరేకత ఉంది. అయితే అధ్యక్ష పదవి చేపట్టాక పార్టీ ప్రగతికి ఆయన చేసిన సేవలను అధి ష్ఠానం గుర్తించింది. ఒక పర్యాయం పూర్తి కాకుండా తొలగించడం సాధ్యం కాదని పలు సందర్భాలలో అగ్రనేతలు ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీలో అంతా సమైక్యమని అనుకుంటున్నా సీఎం సిద్దరామయ్య, డీసీఎం డీకే శివకుమార్‌ల గ్రూపులు తారస్థాయిలో కొనసాగుతున్నాయి. ఇటీవలే ఢిల్లీ వెళ్లిన సమయంలో ఈ ప్రస్తావన వచ్చినట్టు తెలుస్తోంది. అధి ష్ఠానం వద్ద పలువురి పేర్లు ఉన్నా ఈశ్వర్‌ఖండ్రెవైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. అందుకు పలు కారణాలు ఉనా4్నయి. పార్టీలో సీనియర్‌గా ఉన్నా మంత్రిగా కొనసాగుతున్నా ఎక్కడా వివాదాలకు గురి కాలేదు. పైగా రెండు గ్రూపులకు తటస్థంగా ఉన్నారు. రెండు గ్రూపుల వారితోనూ సత్సంబంధాలు కొనసాగిస్తుండడంపై అధిష్ఠానం సానుకూలత చూపుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే ఈశ్వర్‌ఖండ్రె ఢిల్లీలో కుమారుడు, బీదర్ లోక్‌సభ సభ్యుడు సాగర్‌ఖండ్రెతో కలసి పార్టీ అగ్రనేత కేసీ వేణుగోపాల్‌ను భేటీ అయ్యారు. ఇద్దరూ సుదీర్ఘ సమ యంపాటు వారు చర్చించుకోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈశ్వర్‌ఖండ్రెను కేపీసీసీ అధ్యక్ష పదవికి ఎంపిక చేసేందుకు అధి ష్ఠానం పలు అంచనాలు వేసిన ట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో జనాభా కల్గిన వీరశైవలింగాయత సమాజా నికి చెందినవారు కావడం, సామాజికవర్గంలో పట్టు ఉండడం, అఖిలభారత వీరశైవమహాసభ కార్యాధ్యక్షులుగా ఉండడం పార్టీకి క్రమశిక్షణ కల్గినవారు కావడం, వివాదాలు లేనివారు కావడం, పార్టీలో అనుభవం ఉండడం, ఇప్పటికే కేపీసీసీ కార్యాధ్య క్షుడిగా కొనసాగడం, కార్యకర్తలు నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉండడం కారణాలుగా ఉన్నాయి. ఆయన తండ్రి భీమణ్ణఖండ్రెకు మంచి పేరు ఉండడం వంటివి సానుకూలతలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలుస్తోంది.



ఈశ్వర్‌ఖండ్రె

మండ్యలో సాగిన జనాక్రోశ యాత్ర

బెంగళూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను ఖండిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మండ్య, హాసన్‌లలో జనాక్రోశ యాత్రలు సాగించింది. మంగళవారం ఉదయం మండ్యలోనూ, మధ్యాహ్నం హాసన్‌లో ర్యాలీలు జరిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు విజయేంద్ర, ప్రతిపక్షనేతలు అశోక్, ఛలవాది నారాయణస్వామి, మాజీ ఎంపీలు సుమలత, సదానంద గౌడతోపాటు పలువురు పాల్గొన్నారు. ప్రజలకు గ్యారంటీల పేరిట రూ.2వేలు ఇచ్చి పదివేలు లాగేసేలా నిత్యావసర వస్తువుల ధరలు పెంచారని మండిపడ్డారు. ర్యాలీలో పెద్ద ఎత్తున కార్యకర్తలు భాగస్వామ్యులయ్యారు. మైసూరు ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకులు పాల్గొన్నారు. సీటీ రవి, రవికుమార్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



నిరసనలో బీజేపీ నాయకులు

పీయూలో రాణించిన పీఈఎస్ విద్యార్థులు

బెంగళూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): హనుమంతనగర్ పీఈఎస్ క్యాంపస్ విద్యార్థులు ద్వితీయ పీయూ ఫలితాలలో రాణించారు. కళాశాలలో 98.2 శాతం ఉత్తీర్ణత సాధించారు. సైన్స్ విభాగంలో 429 మంది విద్యార్థులకుగాను 409మంది పాస్ అయ్యారు. 100/100 మార్కులను సంస్కృతంలో 14మంది, మ్యాథ్స్‌లో ఐదుగురు, కెమిస్ట్రీ, బయోలజీలలో ఇద్దరు చొప్పున, కన్నడ, ఫిజిక్స్‌లో ఒక్కొక్కరు మార్కులు సాధించారు. సైన్స్ విభాగంలో ప్రజ్వల్ 593/600, కిషన్ 592, దీక్ష 588, ధ్యాన్ ఎస్ రావ్ 583, ఐశ్వర్య ఎం రాయ్‌కుమార్ 581 మార్కులు సాధించారు. వీరిలో ప్రజ్వల్ స్టేట్ ఏడో ర్యాంకు, కిషన్ ఎనిమిదో ర్యాంకు సాధించారు. కామర్స్ విభాగంలో 333మంది విద్యార్థులకుగాను 327మంది ఉత్తీర్ణులయ్యారు. 53మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో 100/100మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించినవారిలో ప్రియాంక బిఎస్ 592/600, భువన్ 591, నేహ యూ భట్ 590, చందన యు 590, రోషిణి 590 మార్కులు సాధించారు. వీరిలో ప్రియాంక స్టేట్ ఎనిమిదో ర్యాంకు, భువన్ తొమ్మిదోర్యాంకు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులైన విద్యార్థులను పీఈఎస్ యూనివర్సిటీ చాన్సలర్ ప్రొఫెసర్ జవహర్ దొరస్వామి ప్రత్యేకంగా అభినందించారు.






ప్రజ్వల్ ఎస్, కిషన్ బిఎల్, ప్రియాంక బిఎస్, భువన్ ఎ

చదువుతోపాటు కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

బెంగళూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): చదువుతోపాటు క్రీడలు, కళలపట్ల ఆసక్తి పెంచుకోవాలని మనదకడలు సినిమా ఫేం సుముఖ అభిప్రాయపడ్డారు. కృష్ణ డిగ్రీ కళాశాలలో జాతీయస్థాయి అంతర్‌కళాశాలల పోటీలు మంగళవారం ప్రారంభించారు. హీరోయిన్‌లు అంజలి ఎస్ అనీష్, రక్షిత శెట్టిలు పాల్గొన్నారు. అహ్మదాబాద్ ట్రాక్టర్ ఇంజనీర్ కంపెనీ డైరెక్టర్ నిరాగ్ చుక్సితోపాటు పలువురు భాగస్వామ్యులు కాగా కృష్ణ గ్రూప్ సంస్థల చైర్మన్ డాక్టర్ ఎం రుక్మాంగదనాయుడు అధ్యక్షత వహించారు. సుముఖ మాట్లాడుతూ కన్నడ భాష, నేల, నీరు, సినిమాల ద్వారా బాషను ప్రోత్సహించాలన్నారు. నిరాగ్‌చుక్సి మాట్లాడుతూ బెంగళూరు పీఈఎస్ కళాశాలలో చదివానని విద్యార్థి రోజులను గుర్తుచేసుకున్నారు. జీవితంలో ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. పోటీలలో 50 జట్లు భాగస్వామ్యులయ్యాయి.



పోటీలను ప్రారంభిస్తున్న నటుడు సుముఖ, హీరోయిన్లు

విద్యార్థులపై తేనెటీగల దాడి



చికిత్స పొందుతున్న విద్యార్థులు

చింతామణి, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): చింతామణి పట్టణంలోని పాలిటెక్నిక్ ఆవరణలో మంగళవారం ఉదయం సుమారు 9.30 గంటలకు అకస్మాత్తుగా తేనెటీగలు దాడి చేశాయి. సుమారు 50 మందికిపైగా విద్యార్థినీ విద్యార్థులు గాయపడ్డారు. వారందరినీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెకానికల్ ల్యాబ్ ముందున్న పాతచెట్టుపై పెద్ద తేనెటీగల పట్టు ఉంది. ఉదయం కోతులు, కాకులు కొట్లాట సందర్భంగా పుట్టనుంచి తేనెటీగలు బయటకు వచ్చి అందరిపైనా దాడి చేశాయి. హర్షవర్ధన్, యోగేశ్, ధనుష్ కుమార్, ఫర్హాన్, ముస్తాఫ్, వివేక్, గురుచరణ్, భరత్ తదితరులు గాయపడ్డారు. తేనెటీగల దాడి సందర్భంగా సంధ్యా అనేవిద్యార్థిని అస్వస్థతకు గురై స్పృహ కోల్పోయింది. ఆమెను డెక్కన్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించగా కోలుకుంది. ఇతర విద్యార్థులు కూడా చికిత్సలు పొందుతున్నారు. విద్యార్థులను పలువురు అధ్యాపకులు పరామర్శించారు.

ఆధునిక సమస్యలకు ఆవిష్కరణలే పరిష్కారం

» డీఆర్‌డీఓ డైరెక్టర్ ప్రహ్లాద రావ్

బెంగళూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఆధునిక సమస్యలకు ఆవిష్కరణల ద్వారా పరిష్కారం తెలుసుకోవాలని డీఆర్‌డీఓ డైరెక్టర్ డాక్టర్ ప్రహ్లాదరావ్ అభిప్రాయపడ్డారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాన్ని మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 2047 నాటికి దేశం ఆర్థికంగా ప్రగతి సాధించేందుకు యువత సాధనలు కీలకమన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ కేజే రావ్, కేఎస్‌సీఎస్‌టీ ఈడీ డాక్టర్ విజయ్, ఇస్రో శాస్త్రవేత్త విలాస్‌రాథోడ్, కళాశాల పరిశోధన అభివృద్ధి విభాగం ముఖ్యులు బీపీ పాటిల్ పాల్గొన్నారు. ఆదిత్య గ్రూప్ సంస్థల చైర్మన్ డాక్టర్ బీపీ విశ్వనాథ్ సారథ్యంలో కార్యక్రమాలు జరిగాయి.



ఆర్ అండ్ డీ సెంటర్‌ను ప్రారంభించి పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ డైరెక్టర్ ప్రహ్లాదరావ్

మౌలిక సదుపాయాలు కల్పించండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

బంగారపేట, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మౌలిక సదుపాయాలలో కీలకమైన శౌచాలయాలు కల్పించాలని, రద్దీ ప్రదేశాలలో పే అండ్ యూజ్ వంటివి నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని సీపీఎం డిమాండ్ చేసింది. పట్టణంలోని ఎమ్మెల్యే గృహ కార్యాలయంలో ఎమ్మెల్యే నారాయణస్వామికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సీపీఎం తాలూకా కార్యదర్శి అప్పయణ్ణ మాట్లాడుతూ డీకే హళ్ళి గ్రామపంచాయతీ పరిధిలోని ఆలదమర ప్రదేశంలో పబ్లిక్ టాయ్‌లెట్స్ లేకపోవడంతో దుకాణదారులు, వీధి వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చుట్టుపక్కల గ్రామాలతోపాటు బెమెల్, కెజిఎఫ్, దుద్దూర కరపనహళ్ళి ప్లాంటేషన్ అవుట్‌లనుంచి పెద్దసంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. రద్దీ ప్రాంతాలలో శౌచాలయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, గ్రామ పీడీఓల ద్వారా స్థల పరిశీలన చేయించి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా పిచ్చకణ్ణు, గ్రామపంచాయతీ సభ్యులు జే గణేశన్, వేలాయుదన్, ఆర్‌డీ అలీక్, కే భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాలమ్...

వేలూరి శివరామశాస్త్రి (జయంతి)



ప్రముఖ పండితులు, శతావధాని, బహుశాస్త్రవేత్త వేలూరి శివరామశాస్త్రి 1892 ఏప్రిల్ 9న కృష్ణా జిల్లా చిరివాడలో జన్మించారు. చిన్నతనంలోనే వేద వేదాలను, శాస్త్రాలను ఔపోసన పట్టారు. పలు భారతీయ భాషల్లో పాండిత్యం సాధించారు. యోగం, సాంఖ్యం, వేదాంతం, జ్యోతిష్యం తదితర శాస్త్రాలలో ఆయన పరిశ్రమ నిరుపమానం. తిరుపతి వేంకటకవుల దారిలోనే ఆయన నడుస్తూ ఆంధ్ర దేశంలోని అన్ని నగరాల్లోనూ అష్టావధానాలు, శతావధానాలు నిర్వహించి గురువులకు తగిన శిష్యుడిగా పేరొందారు. తొలిదశలో గ్రాంధికభాష వైపు మొగ్గినా చివరకు వ్యవహారభాషకు ఊతమిచ్చారు. సంస్థానాధీశులు, సాహితీ ప్రియులచే పలు సత్కారాలు అందుకున్నారు. 1967 మార్చి 17న కన్నుమూశారు.

ముసిరి సుబ్రమణ్య అయ్యర్ (జయంతి)



కర్ణాటక సంగీత విద్వాంసుడు, పద్మభూషణ్ గ్రహీత ముసిరి సుబ్రమణ్య అయ్యర్ 1899 ఏప్రిల్ 9న తమిళనాడు రాష్ట్రం తిరుచ్చిలో జన్మించారు. 1920లో ప్రారంభమైన ఆయన సంగీత యాత్ర దశాబ్దాల పాటు అప్రతిహతంగా కొనసాగడం విశేషం. కర్ణాటక సంగీతరంగంలో పితామహగా అరుదైన గుర్తింపుపొందారు. సంగీత కళానిధి, సంగీత శిఖామణి, పద్మవిభూషణ్ పురస్కారం అందుకున్నారు. 1975 మార్చి 25న పరమపదించారు.

మన్నవ బాలయ్య (జయంతి, వర్ధంతి)



మన్నవ బాలయ్య 1930 ఏప్రిల్ 9న గుంటూరు జిల్లా చేవపాడులో జన్మించారు. వృత్తిరీత్యా అధ్యాపకుడైనప్పటికీ నటుడిగానే పరిచయం. ఎక్కువగా సహాయక నటుడి పాత్రలు పోషించారు. నిర్మాతగాను, రచయితగాను రాణించారు. 350కుపైగా సినిమాలలో నటించారు. కొన్ని సినిమాలకు కథ, పాటలు కూడా అందించారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌లతో కలసి నటించారు. 'చెల్లెలి కాపురం' సినిమాకు నిర్మాతగా ఉత్తమ బంగారు నంది పురస్కారం లభించింది. పౌరాణిక, జానపద, సాంఘిక సినిమాలతోపాటు కొన్ని బుల్లితెర సీరియల్స్‌లోనూ నటించారు. 2022 ఏప్రిల్ 9న కన్నుమూశారు.

జయబచ్చన్ (పుట్టినరోజు)



'పద్మశ్రీ' గ్రహీత జయబచ్చన్ 1948 ఏప్రిల్ 9న మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్పూర్‌లో జన్మించారు. సినీరంగంతో పాటు రాజకీయ రంగంలోనూ రాణించారు. 2004 నుంచి సమాజవాది పార్టీ తరపున రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 1971లో నిర్మించిన 'గుడ్డీ' చిత్రంలో జయబచ్చన్ ఓ ప్రముఖ పాత్రను పోషించారు. పలు హిట్ సినిమాల్లో నటించారు. 11 సార్లు ఫిలింఫేర్ పురస్కారం అందుకున్నారు. 1992లో పద్మశ్రీ పురస్కారాన్ని అందు కున్నారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్‌ను వివాహమాడారు. 2017లో ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం అందుకున్నారు.

10నుంచి ఉరుసు ఉత్సవం

బాగేపల్లి, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొడికొండ రోడ్డులోని హిందూ ముస్లింల భావైక్యతకు నిదర్శనంగా ఉన్న హజరత్ షేక్ హుసేన్‌షావల్లి దర్గాలో ఈనెల 10, 11 తేదీలలో ఉరుసు, గంధం ఉత్సవాలు జరుగనున్నాయి. షేక్ హుసేన్ షావల్లి సమితి నేతృత్వంలో కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 11న ప్రముఖ ఖవ్వాలి గాయకులు పాల్గొననున్నారని తెలిపారు.

లాన్ ఎక్సెస్ 19శాతం ప్రగతి

బెంగళూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): రసాయనాల రంగంలో విశ్వవ్యాప్తంగా పేరొందిన లాన్‌ఎక్సెస్ గత ఆర్థికసంవత్సరం 19.9శాతం ప్రగతి సాధించినట్టు ప్రకటించారు. ఈమేరకు బెంగళూరులో సంస్థ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత్‌తోపాటు వివిధ దేశాలలో రసాయనాల విక్రయాలలో ప్రగతి సాధించినట్టు పేర్కొన్నారు. వచ్చే ఏడాదికి 650 మిలియన్‌ల లక్ష్యాన్ని చేరుకోదలిచినట్టు పేర్కొన్నారు. లాన్‌ఎక్సెస్‌కు సంబంధించి అన్ని వ్యాపార విభాగాలు విక్రయాల ప్రమాణాన్ని పెంచనున్నట్టు తెలిపారు.

రైతు ఆత్మహత్య

కంప్లి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : కురుగోడు తాలుకా పరిధిలోని సిద్దమ్మనహళ్లి గ్రామానికి చెందిన బసవరాజు (34) తెచ్చిన అప్పులు తీర్చలేక చివరకు బాదనట్టి కురువమ్మ దేవస్థానం వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పొలాలకు వెళుతున్న రైతులు కురుగోడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే అక్కడికి చేరుకుని మృతి చెందిన బసవరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కురుగోడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కురుగోడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు సిద్దమ్మనహళ్లి గ్రామానికి చెందిన బసవరాజు వాల్మీకి సమాజంకు చెందిన వారు. రెండు మూడేళ్లుగా పంటలు పండించి నష్టాలు వాటిల్లడంతో తెచ్చిన అప్పులు కట్టలేక చివరకు కురువమ్మ దేవస్థానం వద్ద చెట్టుకు తన లుంగీతోనే చెట్టుకు ఉరివేసుకున్నట్లు తెలిపారు. బసవరాజు భార్య సోమక్క పుట్టింటికి వెళ్లినట్లు తెలిసింది.

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



డీడీని అందజేస్తున్న సభ్యులు

దొమ్మసంద్ర, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ఆనేకల్ తాలూకా హారగద్దె గ్రామంలోని మదగదమ్మ ఆలయానికి ధర్మస్థళ గ్రామాభివృద్ధి సంస్థ లక్ష రూపాయల మొత్తాన్ని డీడీ రూపంలో విరాళం అందచేసింది. సంస్థకు చెందిన డైరెక్టర్ ఆలయ కమిటీకి చెందిన శాంతరామ్, గ్రామపంచాయతీ అధ్యక్షులు సుమా రామస్వామి, ఆలయ కమిటీ అధ్యక్షులు మునిరాజు, తాలూకా యోజనాధికారి నాగేశ్, జనజాగృతి సభ్యులు ప్రసన్నకుమార్, కల్పనా రంజిత్, తిమ్మయ్య, జ్ఞానవికాస యోజనాధికారి సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతిపై సన్నాహక సభ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సమృద్ధి మంజునాథ్ తదితరులు

ముళబాగిలు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ముళబాగిలు పట్టణంలోని నేతాజి క్రీడామైదానంలో ఈనెల 14న బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు దళిత సంఘాలు సహకారం అందించాలని ఎమ్మెల్యే సమృద్ధి మంజునాథ్ వెల్లడించారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి ఆచరణకు సంబంధించి సన్నాహకసభలో దళిత ప్రముఖులతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. పార్టీలు, మతాలకు అతీతంగా ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గత రెండేళ్లు ఎన్నికల కోడ్ కారణంగా సాంకేతికంగా నిర్వహించామన్నారు. తాలూకాలోని 30 గ్రామాలనుంచి అంబేడ్కర్ చిత్రపటం కల్గిన పూల పల్లకీలు పాల్గొంటాయన్నారు. అంబేడ్కర్ ఆశయాలకోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. సమావేశంలో దళిత ప్రముఖులు గూడగు నారాయణప్ప, వెంకటరవణప్ప, నారాయణస్వామి, గొల్లహళ్ళి వెంకటేశ్, సోమణ్ణ, కార్ శ్రీనివాస్, ముని చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ విద్యార్థిని మేఘనకు 97శాతం మార్కులు

బెంగళూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ నేషనల్ కళాశాల విద్యార్థిని మేఘన ఎం నంబియార్ సైన్స్ విభాగంలో 97.3శాతం మార్కులు సాధించారు. ఆశా గ్రేస్ మ్యాథ్యూ 96.5శాతం, ప్రేరణా మూలచందాని 96.33 శాతం మార్కులు సాధించారు. కామర్స్ విభాగంలో ఇశాని 97.67, తనుశ్రీ ఆర్ 96.5, వంశీ ఎన్ పటేల్ 95.17శాతం మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ సీతాశా హెబ్బార్ ప్రకటించారు.



కామర్స్ విద్యార్థిని ఇశాని

ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి సహకారం



తరగతి గదుల పరిశీలనలో నరసింహమూర్తి తదితరులు

శిడ్లఘట్ట, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధియే తన లక్ష్యమని సమాజసేవకుడు, పారిశ్రామికవేత్త బీరప్పనహళ్ళి నరసింహమూర్తి అభిప్రాయపడ్డారు. తాలూకాలోని చీమంగల గ్రామంలోని కువెంపు పాఠశాలను సందర్శించి పాఠశాల తరగతి గదులను, కంప్యూటర్ గదులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి భార్య మంజుళా, బీజేపీ నాయకుడు సురేంద్రగౌడ, ఉపాధ్యాయులు మునిరాజు, హరికెరె మునిరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఉన్నారు.

వ్యవసాయ కుంటలో పడి అక్కాచెల్లెళ్ల మృతి

బాగేపల్లి, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని చేళూరు తాలూకా సోమనాథపుర గ్రామ పంచాయతీ కురపల్లిలోని వ్యవసాయకుంటలో పడి అక్కాచెల్లెళ్లు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. రాధ(17), సాహితి (14) మృతులుగా గుర్తించారు. వేసవి సెలవుల నేపథ్యంలో తల్లితో కలసి తోటకెళ్లారు. తోటకు అనుబంధంగా ఉన్న వ్యవసాయ కుంట పైప్‌ను బాగు చేసే ప్రయత్నంలో అక్కచెల్లెళ్లు ఇద్దరు కాలు జారిపడ్డారు. కొద్దిసేపటికే ఊపిరాడక మృతిచెందారు. పిల్లలను కోల్పోయిన తల్లి ఆవేదన అందరినీ కలచివేసింది. సమాచారం అందుకున్న చేళూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు.




రాధ, సాహితి (ఫైల్)

ఒక వరుడు.. ఇద్దరు వధువులు..

అక్కాచెల్లెళ్లతో వివాహానికి సిద్ధమైన యువకుడు

పెళ్లి కుమార్తెలు మైనర్లు.. అడ్డుకున్న పోలీసులు

సోషల్ మీడియాలో వారం రోజులుగా ఓ పెండ్లి పత్రిక తెగ వైరల్ అవుతోంది. అందులో వింతేముంది అంటారా? వరుడు ఒక్కడే. వధువులు మాత్రం ఇద్దరు. అది కూడా అక్కాచెల్లెళ్లు. ఇద్దరికీ ఒకేరోజు, ఒకే వేదికపై తాళిబొట్లు కట్టడానికి సిద్ధమయ్యాడు పెండ్లి కుమారుడు. వారి పెండ్లి పత్రికను సోషల్ మీడియాలో చూసిన వారందరూ షాక్‌కు లోనయ్యారు. వివాహం చేసుకుందామంటే ఒక్క అమ్మాయి దొరక్క చస్తుంటే.. వీడెవడో ఏకంగా ఇద్దరిని చేసుకుంటున్నాడంటూ పెళ్లికాని ప్రసాద్‌లు అక్కసు వెళ్లగక్కుతున్నారు. సోషల్ మీడియాలో తెగ పోస్టులు పెడుతున్నారు. పెళ్లయిన వారు సైతం కాలం ఎటుపోతోంది అంటూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆ వివాహ ఆహ్వాన పత్రిక అటు.. ఇటు తిరిగి.. పోలీసుల చెంతకు చేరింది. వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. పెళ్లిపై ఆరాతీశారు. వధువులిద్దరు మైనర్లు అని తేలడంతో ఇరు కుటుంబాలను పిలిపించి, కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇలా.. ఈనెల 10న జరగాల్సిన వివాహాన్ని అడ్డుకున్నారు. కర్ణాటకలోని బాగేపల్లి ప్రాంతానికి చెందిన ఇరు కుటుంబాల వారు శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి వచ్చి, ఇక్కడే స్థిరపడ్డారు. వారు బంధువులు. ఓ కుటుంబంలోని ఇద్దరు మైనర్ అక్కచెల్లెళ్లను.. మరో ఇంట్లోని గంగరాజుకిచ్చి వివాహం చేయాలని నిశ్చయించారు. ఫంక్షన్‌హాల్‌లో పెళ్లికి ఏర్పాట్లు చేశారు. బుధవారం రిసెప్షన్, గురువారం వివాహం జరగాల్సి ఉంది. విషయం తెలుసుకున్న సీఐ శేఖర్ మంగళవారం అడ్డుకున్నారు. ఇరు కుటుంబాల వారిని స్టేషన్‌కు పిలిపించి, కౌన్సెలింగ్ ఇచ్చారు. పెళ్లి జరగకుండా చర్యలు తీసుకున్నారు. మైనర్లకు వివాహ విషయమై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిత.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు వరుడు గంగరాజు, వధూవరుల తల్లిదండ్రులపై కేసు నమోదు చేశారు.

\- గోరంట్ల, ఆంధ్రజ్యోతి



తుంగభద్ర నీటి మట్టం :1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1584.98	1,579.25
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	5,215	0
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	4,202	931
నీటి నిల్వ (టీఎంసీలు)	7.31	4.12

టామోటా..!

- కిలో రూ.3 పలికిన టమోటా
- మళ్లీ పంట వేసేది లేదంటూ ఆగ్రహం
- ధరల తగ్గుదలతో రోడ్డుపై పారబోసి నిరసన



రోడ్డుపై టమోటాలు పారబోసి ఆందోళన చేపట్టిన రైతులు

బళ్లారి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): జీవితంలో టమోటా పంట వేయం..మరీ ఇంత తక్కు వ ధరకు అమ్మాలంటే ఎలా అంటూ టమోటా రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బళ్లారి ఏపీఎంసీలో టమోటా ధర రూ.3 పలికింది. దీంతో రైతుల్లో ఆగ్రహం పెల్లుబికింది. ఇన్నాళ్ల ఉన్న ధరలు పంట చేతికొచ్చేసరికే పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బళ్లారి, విజయనగర, రాయచూరు, కొప్పళ, చిత్రదుర్గం జిల్లాలో బోర్ల కింద అధికంగా టమోటా సాగు చేశారు. పది రోజులుగా కోతలు మొదలయ్యాయి. గతంలో కిలో టమోటా రూ. 30 నుంచి 40 వరకు ధర పలికేది. కేవలం రూ.3 పలకడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై పార బోసి నిరసన వ్యక్తం చేశారు. మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్మినా కనీసం కూలీలు, రవాణా చార్జీలు కూడా రావని ఆవేదన వ్యక్తం చేశారు. కోయకుండా మరి కొందరు పొలాల ల్లోనే వదిలేస్తున్నారు. ఏటా ఇదే తరహాలో నష్ట పోతున్నామని ఇకపై పంట వేసేది లేదంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తూ కనిపించారు.

టమోటా పంట గొర్రెల పాలు

కంప్లి, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ఈ ఏడు టమోటా రైతుకు కన్నీరే మిగిలింది. తాలుకా పరిధిలో వరి, మొక్కజొన్న, పత్తి, మిరప, అరటి, పట్టు, చెరకు, దానిమ్మ, అంజూర్ ఇతర పంటలతో పాటు రైతులు టమోటా అధికంగా సాగు చేశారు. వారం రోజులుగా ధరలు భారీగా పడిపోవడంతో విధి లేక పొలాల్లోనే వదిలేస్తున్నారు. పంటనుకోసి మార్కెట్‌కు తరలిస్తే కూలీలు కూడా రావని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ శిక్షణ కేంద్రం మార్గంలో రైతు నాగరాజు తన రెండు ఎకరాల్లో టమోటా పంటలు వేసుకున్నానని, పుష్కలంగా పంట పండినా ధర లేకపోవడంతో నిరాశే మిగిలిందన్నారు. కూలీలు, ఎరువుల ధరలేమో భారీగా పెరిగిపోయాయని, టమోటా ధరలు పడిపోయాయన్నారు. గిట్టుబాటు కాదని పొలాల్లోనే వదిలేశామన్నారు.



టమోటా పంటను మేస్తున్న గొర్రెలు

సత్తాచాటిన ఐడీపీఎస్ విద్యార్థులు



జె. మాధురి | చరణ్ తేజ్ | ఎస్. శంకర్ | విశ్వవాణి

బళ్లారి గాంధీనగర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ద్వితీయ పీయూ ఫలితాల్లో బళ్లారి నగరానికి చెందిన ఐడీపీఎస్ ఇండిపెండెంట్ పీయూ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాల ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో టాపర్‌గా నిలిచినట్లు వివరించారు. కళాశాలకు చెందిన విజ్ఞాన విభాగంలో విద్యార్థుల్లో మాధురి 600 మార్కులకుగాను 578 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలవగా, తుమ్మలా మోహన్ చరణ్ తేజా 563, శంకర్.ఎస్. 553, వైష్ణవి.బి.ఆర్ 543, కె.పల్లవి 540, వైష్ణవి. బి.ఆర్.532, మహాదేవ్ కార్తిక్ వర్మ 527, హెచ్.జైబా అక్తర్ 525, భావకట్టి ఫణీంద్ర 515, యు.ఎం. సాత్వికా 512, పి.రక్షితా 511 మార్కులు సాధించారు. వాణిజ్య విభాగంలో సి.జ్యోతి 550, ఆర్ ఐశ్వర్య 526, టి.మహ్మద్ హ్యారిష్ అహ్మద్ 501 మార్కులు సాధించారు. విద్యార్థుల ఉత్తమ సాధనకు కృషి చేసిన కళాశాల అధ్యాపక బృందానికి, ప్రోత్సహించిన విద్యార్థుల తల్లితండ్రులకు కళాశాల పాలనా మండలి చైర్మన్ జయచంద్రా రెడ్డి అభినందనలు తెలియజేశారు.



కె.పల్లవి | సి.జ్యోతి | ఆర్.ఐశ్వర్య | మహ్మద్ హరేష్

పోలీసులకు పట్టుబడిన మహారాష్ట్ర బ్యాంక్ మేనేజర్

రాయచూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): నగరంలోని మహారాష్ట్ర బ్యాంక్‌లో కలకలం రేపిన నిధుల దుర్వినియోగం కేసులో మేనేజర్ నరేంద్ర రెడ్డి ఎట్టకేలకు పోలీసులకు పట్టుబడ్డాడు. వినియోగదారుల ఫోన్ డెటా ఆధారంగా నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి గోల్డ్ లోన్ మంజూరు చేసిన నరేంద్ర రెడ్డి రూ.10కోట్లు 97 లక్షలు కాజేసినట్టు బ్యాంక్ అధికారులు గుర్తించారు. ఈ విషయంపై బ్యాంక్ రీజనల్ మేనేజర్ సుచేత్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జిల్లా పోలీసులు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నరేంద్ర రెడ్డి మిత్రుడి ఫోన్ ఆధారంగా ఆయన ఏపీ రాష్ట్రం శ్రీశైలంలో ఉన్నట్లు గుర్తించి అక్కడి వెళ్లిన పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. ఆయన వద్ద రూ.69 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

రక్తదానం మహత్తరమైనది

- వీవీ సంఘం అధ్యక్షుడు మహాంతేష్



రక్తదానం చేస్తున్న యువకులు

బళ్లారి గాంధీనగర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): సామాజిక సేవలో రక్తదానం కీలకమైనదని, యువతలో రక్తదానంపై చైతన్యం తీసుకురావాలని వీరశైవ విద్యావర్థక సంఘం అధ్యక్షుడు డాక్టర్ కణేకల్ మహాంతేష్ అన్నారు. మంగళవారం నగరంలోని రావ్ బహదూర్ వై మహాబలేశ్వరప్ప ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా ఆరోగ్య శాఖ, బళ్లారి జిల్లా టాస్క్‌ఫోర్స్ బ్లడ్ సెఫ్టీ, స్వామి వివేకానంద చారిటబుల్ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని, రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఊపిరి పోసిన వారమవుతామన్నారు. ఈ సందర్భంగా 350మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.హనుమంత రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రశాంత్ కేణిలతో పాటు రవికుమార్, ప్రసన్న ఐకుమార్, డాక్టర్ సోమనాథ్ స్వామి, గణేష్‌హెచ్. స్వామి, స్వామి వివేకానంద చారిటబుల్ బ్లడ్ బ్యాంక్ నిర్వహకులు ఎన్.గోపాల్ రెడ్డి, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ గంగాధర్ గౌడ, మెడికల్ కళాశాల పరిశోధనా కేంద్రం (బిఎంసి అండ్ ఆర్‌సి) సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతిపై ముందస్తు సమావేశం

సిరుగుప్ప, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా ఆచరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీఎం సతీష్ తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో అంబేడ్కర్ జయంతిపై పూర్వసిదతా సమావేశం జరిగింది. తాలుకా సాంఘీక సంక్షేమశాఖ డైరెక్టర్ సిద్దయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ శాఖాధికారులతో సుదీర్ఘ చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ మట్లాడారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖాధికారి సిద్దయ్య, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం తాలుకా అధ్యక్షులు కొడ్లి మల్లికార్జున, బసవ భూషణ స్వాముల అధికారులు పాల్గొన్నారు.

జొన్నలు కొనుగోలు చేయాలని నిరసన



ఆందోళనలో పాల్గొన్న రైతుసంఘం నాయకులు

బళ్లారి సిటీ,ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఆదేశించినప్పటికీ జిల్లాయంత్రాంగం జొన్నలను కొనుగోలు చేయకపోవడాన్ని వ్యతిరేకిస్తూ ఏఐకేకేఎంఎస్ ఆందోళన చేపట్టింది. మంగళవారం ఆహార శాఖ జిల్లా కార్యాలయం దగ్గర నిరసన చేపట్టి ఆశాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లాధ్యక్షుడు గోవింద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించినప్పటికీ జిల్లా యంత్రాంగం ఇంకా జొన్నలను కొనుగోలు చేయలేదని. రిజిస్ట్రేషన్ సమస్యలు, వాహన జీపీఎస్, లాగిన్ సమస్యలు, సర్వర్ సమస్యలు రైతులను పీడిస్తున్నాయన్నారు. జిల్లాకార్యదర్శి గురల్లి రాజా మాట్లాడుతూ జొన్న సేకరణప్రక్రియ ఇంకా ప్రారంభం కాకపోవడం సమస్యను కలిగిస్తోందన్నారు. ఏఐకేకేఎంఎస్ రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా ఆంజనేయస్వామి రథోత్సవం

కంప్లి, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): తాలుకా పరిధిలోని జవుకు గ్రామంలో మంగళవారం ఆంజనేయస్వామి రథోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్ పాల్గొని రథోత్సవానికి పూజలు చేపట్టి మొక్కులు సమర్పించుకున్నారు. మెట్రి, దేవసముద్రం, కంప్లి, చిక్కజాగనూరు, జీనూరు, హంపేదేవనహళ్లి, మరి ఇతర గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



అలంకరణలో హనుమంతుడు

వాటర్ ప్లాంట్ ప్రారంభం



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ వైఎం సతీష్

బళ్లారిరూరల్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): రూరల్ పరిధిలోని హలకుంది గ్రామంలో ఎమ్మెల్సీ సతీష్ ఉచిత శుద్దతాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భగా సతీష్ మాట్లాడుతూ ఎండా కాలంలో నీరు తాగడానికి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో తనవంతు సహకారంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు హెచ్ఆర్ మల్లికార్జున గౌడ, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

నీటి విడుదలపై రైతుల హర్షం



ఎమ్మెల్యే నాగరాజును సత్కరిస్తున్న రైతులు

సిరుగుప్ప, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): రెండవ పంటకు తుంగభద్ర జలాశయం నుంచి నదికు ఎమ్మెల్యే బీఎం నాగరాజు సాగునీరు విడుదల చేయించడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలో రైతు సంఘం నాయకులు దమ్మూరు సోమప్ప, కరిబసప్ప ఆధ్వర్యంలో రైతులు ఎమ్మెల్యే కలిసి అభినందించారు. పంటలు ఎండుతున్న సమయంలో టీబీ డ్యామ్ అధికారులతో చర్చించి సాగునీటిని తుంగభద్ర నదికి విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. రెండవ పంటకు ఇక నీటి ఇబ్బందులు వుండవని రైతులు అభిప్రాయపడ్డారు. ఇప్పటికే కాల్వల్లో నీరు చేరుతోందని అధికారులు నీరు దుర్వినియోగం కాకుండా చూడాలని రైతులు కోరారు.

మొదటి ర్యాంకు సాధించిన లారీ డ్రైవర్ కుమార్తె

బళ్లారి గాంధీనగర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ద్వితీయ పీయూ ఫలితాల్లో లారీ డ్రైవర్ కూతురు సత్తా చాటింది. విజయనగర జిల్లా కొట్టూరు పట్టణంలోని ఐఎన్‌డీపీ పీయూ కళాశాల విద్యార్థి సంజనాబాయ్ ఆర్ట్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించింది. 600 మార్కులకుగాను 597 మార్కులు సాధించిన సంజనా ఇటు కళాశాలకు, అటు జిల్లాకు ఉత్తమ పేరు తీసుకురావడం విశేషం. విజయనగర జిల్లా మరియమ్మనహళ్ళి గూండా స్టేషన్ గ్రామ పంచాయతీకి చెందిన సంజనా బాయి ఓ సాధారణ లారీ డ్రైవర్ కుమార్తె. వారి గ్రామానికి ఇంతవరకు సరైన బస్సు సౌకర్యం కూడా లేదు. నిరంతర కృషితోనే విజయం సాధించానని ఈ సందర్భగా ఆ బాలిక తెలిపింది. విజయనగర జిల్లా పరిధిలోని ఇటగి పంచమశాలి పీయూ కళాశాలకు చెందిన నిర్మల అనే విద్యార్థి ఆర్ట్ విభాగంలో 600 మార్కులకుగాను 596 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది.

ఉత్తమ ఫలితాలు సాధించిన జ్ఞానామృత విద్యార్థులు



ప్రిథ్వీసేన్ | శశాంక్ | మిస్బీ

బళ్లారిసిటీ, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): నగరంలోని జ్ఞానామృత పీయూ కాలేజీ విద్యార్థులు 2024-25 జరగిన పీయూసీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని చైర్మన్ ఎంజీ గౌడ తెలిపారు. విద్యార్థులు రాజ ప్రిథ్వీసేన్ సైన్స్ విభాగంలో 600మార్కులకు గాను 584మార్కులు, శశాంక్ 580మార్కులు, వాణిజ్య విభాగంలో మిస్బీ 576మార్కులు సాధించి కాలేజీకి గర్వకాణంగా నిలిచారు. గత 5సంవత్సరాలుగా తమ కాలేజీ విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించారని ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులకు కాలేజీ యాజమాన్యం, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి సహకరించాలి: ఎమ్మెల్యే



ఛానాల్ ఆనంద్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే గణేష్

కంప్లి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన కురుగోడు దొడ్డ బసవేశ్వర అభివృద్ధికి ముందుకు రావాలని ఎమ్మెల్యే జేఎన్ గణేష్ పిలుపునిచ్చారు. మంగళవారం కురుగోడు పట్టణంలో దొడ్డ బసవేశ్వరాలయం ప్రాంగణంలో దేవదాయ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఛానాల్ ఆనంద్ ఆలయ అభివృద్ధికి గత కొంతకాలంగా కృషి చేస్తుండటంతో నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నామని తెలిపారు. నూతన అధ్యక్షుడు ఛానాల్ ఆనంద్ మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులదరూ దేవస్థానం అభివృద్ధికి కృషి చేపట్టాలి. సభ్యులతో పాటు అభివృద్ధికి ముందుకు వచ్చినప్పుడే ఆలయ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుష అధ్యక్షులు శేకన్న, తహసీల్దార్ నర్సప్ప, చిదానందప్ప దేవాదాయ శాఖాధికారి హనుమంతప్ప, కొట్టూరు మచ్చన్న, బసవరాజు, గాదెలింగప్ప, గాదెలింగప్ప ఆలయ కమిటీ పదాధికారులు పాల్గొన్నారు.

హోసూరు జోన్



వెలవెలబోతున్న పట్టణంలోని ఓ రహదారి

మండుతున్న ఎండలు

- వెలవెలబోతున్న రద్దీ మార్గాలు

హోసూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): వేసవి ప్రారంభంలో ఎండలు మండిపోతుండగా ప్రధాన రోడ్లపై జనసంచారం తగ్గింది. మధ్యాహ్నం వేళ ప్రజల రాకపోకలు గణనీయంగా తగ్గాయి. కాగా మరోవైపు ప్రధాన రోడ్డుపై పలు చోట్ల ఆవులు, వీధికుక్కలు, బర్రెలు తరచుగా సంచరిస్తుండడంతో ట్రాఫిక్‌కు అంతరాయం నెలకొంది. రాయకోట్టై రోడ్డు, రింగ్‌రోడ్డుపై పశువులు సంచరించకుండా వాటి యజమానులకు తగిన సూచనలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎంజీ రోడ్డు, డెంకణీకోట రోడ్డు, ఓల్డ్ బెంగళూరు రోడ్డు, సబ్ రిజిస్ట్రార్ రోడ్డు, బాగలూరు రోడ్డు, బెంగళూరు - కృష్ణగిరి జాతీయ రహదారికి వెళ్లే రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. నిత్యావసరాలతోపాటు గృహోపకరణాలు, షాపింగ్‌మాల్స్ ఇక్కడ ఉండడంతో ప్రజల రాకపోకలతో సందడిగా ఉంటుంది. ఎండలతో మధ్యాహ్నం రోడ్లు బోసిపోతున్నాయి.



ప్రధాన రహదారిపై సంచరిస్తున్న గేదెలు

వామ్మో.. నిమ్మ..!

- నిమ్మకాయలకు పెరిగిన డిమాండ్
- కిలో రూ.100 నుంచి రూ.120

హోసూరు (కృష్ణగిరి), ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ఈసారి ఎండలు కాస్త ముందుగానే ప్రారంభం కాగా మూడు నాలుగు వారాలుగా దాహార్తి తీర్చే పుచ్చకాయలు, దోసకాయలు, కొబ్బరిబోండాలకు డిమాండ్ పెరిగింది. ఇప్పటికే రద్దీ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. దాహార్తి తీర్చేందుకు నిమ్మరసం కూడా ఎక్కువగా వాడుతుంటారు. వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించేవాటిలో నిమ్మరసం ఒకటి కావడంతో నిమ్మకాయలకు డిమాండ్ పెరిగింది. రైతుబజారుకు రోజూ టన్ను నిమ్మకాయలు వచ్చేవి. ప్రస్తుతం సగానికి తగ్గింది. సరఫరా తగ్గడం, డిమాండ్ పెరగడంతో నిమ్మకాయల ధరలు పెరిగాయి. ప్రస్తుతం కిలో రూ.100, రిటైల్‌గా రూ.120 పలుకుతోంది. ఎట్టకేలకు నిమ్మధర పెరగడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



అమ్మకానికి సిద్ధంగా ఉంచిన నిమ్మకాయలు

ధరల పెరుగుదలపై బీజేపీ నిరసన

బళ్లారి సిటీ,ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ధరల పెరుగుదలపై బీజేపీ నాయకులు నిరసన చేపట్టారు. మంగళవారం నగరంలో బీజేపీ నాయకులు కేఎంఎఫ్ సమీపంలో ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్సీ సతీశ్, నగర మాజీ ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరలు పెంచి ప్రజలపై భారం మోపుతోం దన్నారు. పెంచిన ధరలు తగ్గించకపోతే రాష్ట్ర వ్యాప్తం నిరసన చేపడ్తామన్నారు. నాయకులు హెచ్.హనుమంతప్ప, డా.మహిపాల్, గుర్రం వెంకటరమణ, శ్రీనివాస్‌మోత్కార్, మదుకుమార్ పాల్గొన్నారు.



నిరసనలో బీజేపీ నాయకులు

న్యాయవాదులకు ఉచిత వైద్యశిబిరం

హోసూరు రూరల్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): హోసూరు మీరా మల్టి స్పెషాలిటీ హాస్పిటల్, షిర్డీ ట్రస్టు, రోటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ కార్యాలయ హాల్‌లో ఉచిత వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. అదనపు జిల్లా న్యాయమూర్తి శిబిరాన్ని ప్రారంభించారు. 500మందికిపైగా న్యాయవాదులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. హోసూరు లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివశంకర్, మీరా హాస్పిటల్ ఫౌండేషన్ చైర్మన్ షణ్ముగవేల్, విజయరాఘవన్, షిర్డీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు న్యాయవాది ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అదరగొట్టిన అమ్మాయిలు..!



ప్రతీక్షను అభినందిస్తున్న తోటి విద్యార్థులు

(5వ పేజీ తరువాయి)

ద్వితీయ పరీక్షలలో ఉడుపి జిల్లా నెంబరువన్ స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 31 జిల్లాలు ఉండగా విద్యాశాఖ ప్రకారం 32 జిల్లాలుగా ఉన్నాయి. కళ్యాణకర్ణాటక ప్రాంతమైన యాదగిరి జిల్లా రాష్ట్రంలోనే చివరి స్థానానికి చేరింది. ఉడుపి, దక్షిణకన్నడ జిల్లాల తర్వాత దాదాపు 8శాతం కంటే తక్కువతో బెంగళూరు దక్షిణ జిల్లా నిలిచింది. తీరప్రాంత, దక్షిణకర్ణాటక, మైసూరు, బెంగళూరు ప్రాంత జిల్లాలు తొలి 15స్థానాలను కైవశం చేసుకోగా ఆతర్వాత స్థానాల కోసం పోటీ పడినట్లుగా కళ్యాణకర్ణాటక, కిత్తూరు కర్ణాటక జిల్లాలు నిలిచాయి.

రెండు సప్లిమెంటరీలకు ఫీజు మినహాయింపు

సాధారణంగా ప్రధాన పరీక్షల తర్వాత ఒక సప్లిమెంటరీ నిర్వహించడం ఆనవాయితీ. అయితే దీనికి భిన్నంగా రాష్ట్రంలో కొన్నేళ్ళుగా రెండు సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయి. ద్వితీయ పీయూ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీగా రాసే రెండు పరీక్షలకు ఫీజుల నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు మంత్రి మదుబంగారప్ప ప్రకటించారు.



ఆర్‌వీ కళాశాలలో విజేతల సంబరం